# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 335 | వరంగల్ | శనివారం, 17 అక్టోబర్ 2026 | పేజీలు : 02


## దుర్గా మాత ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో సంస్కార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల్లో 6 రోజు వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

- **మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**
- **గ్రామస్థులకు 100 డప్పులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** దేవరుప్పుల మండలంలోని పెద్దామడూర్ గ్రామంలో ఏడో రోజు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి పెద్దామడూర్ గ్రామ ప్రజలు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామమంతా పండుగ శోభను సంతరించుకుంది. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. మహిళలతో మమేకమై పండుగ సంబరాల్లో పాల్గొనడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి 100 డప్పులను పంపిణీ చేశారు. గ్రామీణ కళలు, జానపద సంప్రదాయాలను ప్రోత్సహించడంతో పాటు స్థానిక కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో డప్పుల పంపిణీ చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రకృతిని పూల రూపంలో పూజిస్తూ, మహిళలంతా ఒక్కచోట చేరి ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఇలాంటి పండుగలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాల పట్ల గౌరవాన్ని మరింత పెంచుతాయని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, కళలు, జానపద సంప్రదాయాలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో డప్పు కళకు ప్రత్యేక గుర్తింపు ఉందని, డప్పు మన జానపద సంస్కృతిలో అంతర్భాగమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇలాంటి సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ కళాకారులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదం, సహకారంతో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.







## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- **బతుకమ్మ ఆడిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పెద్దమడుర్ గ్రామంలో 7వ రోజున సద్దుల బతుకమ్మ నిర్వహించడం ఆ గ్రామ ఆనవాయితీ వస్తుంది. ఈ సందర్భంగా గ్రామంలో జరిగే సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో కోలాటం కూడా ఆడారు. మహిళల్లో పండుగ ఉత్సాహాన్ని నింపుతూ వారితో మమేకమై మాజీ మంత్రి ఎర్రబెల్లి బతుకమ్మ ఆడటంతో అందరిలోనూ ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా గ్రామ ఆడ బిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం ఈ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రకృతిలో లో లభించే తీరొక్క పూలను సేకరించి వాటిని అందంగా వలయాకృతిలో పేర్చి అమ్మవారు ఆ పార్వతీదేవికి ప్రతిరూపమైన గౌరమ్మను ప్రతిష్టించి కొలిచే అద్భుతమైన పండుగ ఈ బతుకమ్మ అన్నారు. ప్రపంచంలోనే ఆడ బిడ్డలు పువ్వులను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే వుంది. తెలంగాణ ఆడ బిడ్డల ఆత్మ గౌరవం ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి గా నిలిచింది బతుకమ్మ పండుగ. అందుకే మాజీ సీఎం కెసీఆర్ గారు బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్ణయించి నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బబ్బురి శ్రీకాంత్ గౌడ్, మండల నాయకులు, గ్రామ ఆడబిడ్డలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరి కృష్ణమూర్తిని పరామర్శించిన ఎర్రబెల్లి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి కృష్ణమూర్తి అనారోగ్యం కారణంగా శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారిని పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు ఐలేని సుధాకర్ రెడ్డి,పార్టీ నాయకులు పశులాది పోశయ్య, వార్డు సభ్యులు ఆనగంటి వెంకటేశ్వర్లు, బొందుగుల విజయ్ , గన్న కృష్ణమూర్తి, వల్లపు యాదగిరి, ఐలేని యాకం రెడ్డి, బీరెల్లి రవివర్మ, పసులాది రాజు, తోడేటి చిన్న యాకయ్య, వట్టిపల్లి శ్రీశైలం,బీరెల్లి వెంకన్న, ఐలేని శ్రవణ్ రెడ్డి, పసులాది ఉపేందర్, పశులది మహేష్, తదితరులున్నారు.

# నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు

## ■ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కస్తూర్బా గాంధీ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. దేవరుప్పుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV)లో రూ.56 లక్షల వ్యయంతో చేపట్టనున్న మొదటి అంతస్తు మిగులు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేలా నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేను కలిసిన పాలకుర్తి, దేవరుప్పుల నూతన ఎస్సైలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల నూతన ఎస్ఐగా ఊర సృజన్ కుమార్, దేవరుప్పుల మండల నూతన ఎస్ఐగా చింత రాజు బాధ్యతలు స్వీకరించిన అనంతరం, పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.



## ధాన్యం నిల్వల్లో వ్యత్యాసాలు ఉంటే రైస్ మిల్లులపై కేసులు



**పాలకుర్తి వాణి, రాయపర్తి :** ధాన్యం నిల్వల్లో వ్యత్యాసాలు ఉంటే రైస్ మిల్లుల పై కేసుల నమోదు ఖాయం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.శుక్రవారం నాడు ఆయన ఓబుల్ కేశవపూర్ లో రైస్ మిల్లు ను కేంద్ర విజిలెన్స్ బృందం తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..పౌర సరఫరాల శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు రైస్ మిల్లు ల పై ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్టు వివరించారు.ఇప్పటికే డిఫాల్టర్ ఐన రైస్ మిల్లర్ ల పై కేసులు నమోదు చేశామని తెలిపారు.మిల్లు నిర్వహణ లో యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని రఘునందన్ అన్నారు.

## విద్యుత్ కోతలు, రైతన్నలు ఇబ్బందులు

### ■ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ కోతలతో రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు.పసునూరి నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కోతలతో పాటు, సాగునీరు అందక రైతులు కష్టాలు పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ కారు పోతుల వేణు, సర్పంచ్ కమ్మగాని విజయనాగన్న గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఉప సర్పంచ్ గాదపాక కిరణ్, గడ్డం కిరణ్, వీరమనేని సోమేశ్వరరావు, కడుదుల కరుణాకర్ రెడ్డి, మురళీధర్ రావు, గూడ దామోదర్ కళింగ రావు, బొమ్మగాని కొమురయ్య, కోల నారాయణ గౌడ్, వార్డు సభ్యులు కమ్మగాని సుధాకర్ గౌడ్, ఎడమ కంటి సతీష్ దాసరి మధు, మారేపల్లి బిక్షపతి, బీరెల్లి రవి వర్మ, లొంక మల్లేష్, ఎండి రాజ్ మహమ్మద్, పాలకుర్తి మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువకులు,సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వల్మిడి దేవస్థానానికి రూ.2 లక్షల విలువైన శతగోపం బహూకరణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి భక్తులు సుమారు రూ.2 లక్షల విలువైన శతగోపాలను బహుకరించారు. స్వామివారి సేవలో భాగంగా భక్తులు ఈ పవిత్ర కానుకను ఆలయానికి సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానానికి విలువైన శతగోపాలను అందించిన దాతల సేవను ఆలయ అధికారులు గ్రామ ప్రజలు భక్తులు అభినందించాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటరెడ్డి,ఆలయ అర్చకులు చక్రవర్తుల కళ్యాణ సుందరాచార్యులు ఆలయ సిబ్బంది మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతీ రూపంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని మూడో వార్డులో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి శుక్రవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా దర్శమిచ్చారు. చదువుల తల్లి సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని త్రిశక్తులలో ఓ స్వరూపమైన సరస్వతి దేవి అలంకరాన్ని దర్శించుకోవడమే మహాభాగ్యంగా భక్తులు భావిస్తారు. దేవిని దర్శించుకుని ఆరాధిస్తే బుద్ధి వికాసం విద్యాలాభం కలుగుతుందని జ్ఞాన ప్రదాతగా కొలుస్తారు. అమ్మవారిని తెలుపు రంగు వస్త్రాలు,వీణా వాహిణిగా అలంకరించి, దద్ధోజనం పాయసాలను నైవేద్యంగా నివేదించారు. మంగళహారతులతో ప్రత్యేకమైన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డ్ కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి,దూడల శోభారాణి,లగిశెట్టి పద్మావతి, కన్న స్రవంతి,మోటె రేణుక, పగిడిపల్లి మంగ, యెనగందుల రేణుక, భాగ్య, వీణ చల్లగొండ పావని, భోగ రజని, గట్టు విజయ, బొడ్డు లక్ష్మి, మిన్నలాపురం శోభా నిర్వాహకులు దూడల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** దేవరుప్పుల జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోటకూరి పాండు కృష్ణ కుమార్తెల సారి వేడుక దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్‌లో నిర్వహించారు. ఈ వేడుకకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341